# స్పటిక లింగానికి హారతి ఇస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 23,37,443.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 25, జూన్ 2024 పేజీలు - 8


# మండల స్థాయి ప్రజావాణికి అనూహ్య స్పందన

## మొదటిసారి నిర్వహించిన ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 1706 దరఖాస్తులు

## ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## రాబోయే రోజుల్లో ప్రజావాణిని మరింత పటిష్ట పరుస్తాం

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మొదటిసారిగా మండలాలలో పూర్తిస్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్యస్పందన వచ్చిందని జిల్లా కలెక్టర్ సి. నారయణ రెడ్డి తెలిపారు. మొదటి రోజే జిల్లా వ్యాప్తంగా 33 మండలాలలో సుమారు 1706 దరఖాస్తులు ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి బృందాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజావాణిపై అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై అన్ని సోమవారాలు మండలాలలో ఇలాగే ప్రజావాణి కార్యక్రమం జరగాలని, ప్రత్యేకించి సమస్యల పరిష్కా రంపైనే మండల స్థాయి బృందాలు దృష్టి సారించాలన్నారు. ఏ దరఖాస్తు కూడా జిల్లా స్థాయికి నేరుగా రావోద్దని, మండ లానికి వస్తే సమస్య పరిష్కారం అవుతుంది అన్న నమ్మకం ప్రజల్లో కల్పించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రజలను నేరుగా కలవడానికి ఒక మంచి వేదకి అని అన్నారు. సోమవారం వచ్చిన ఫిర్యాదులను వారంలోపు అంటే శనివారం లోపు పరిష్కరించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంపై గ్రామ పంచాయతీ కార్యదర్శులతో పాటు, అందరికి అవగాహన కలిగే విధంగా ఆయా పథకాల కింద అన్ని శాఖలకు సంబంధించి కార్యదర్శులతో పాటు అందరికి అవగాహన కలిగే విధంగా ఆయా పథకాల కింద అన్ని శాఖలకు సంబంధించి తెలుగులో సర్క్యులర్లను జారీ చేస్తామన్నారు. ప్రజలకు అందాల్సిన సేవలు మండల స్థాయిలో అందాలన్నదే తమ అభిమతమని ఆయన వెల్లడించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్యం, పాఠ శాల విద్య అంగన్వాడీ వంటివి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరగాలని, ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలపై సైతం మండల స్థాయి బృందం స్పందించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అలాగే ప్రజావాణికి సంబంధించి అన్ని మండలాలలో వాట్సప్ గ్రూపులను ఏర్పాటు చేయాలని, ప్రజావాణి నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జెడ్పి సీఈవో జిల్లా స్థాయి ప్రజావాణి ప్రత్యేక అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, నోడల్ అధికారి శ్రీదేవి, మున్సిపల్ కమీషనర్ డిఈవో తదితరులు హాజరయ్యారు.





# ప్రజావాణి పై ప్రత్యేక దృష్టి

## మండల, జిల్లా స్థాయిలో అధికారులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## వారంలో రెండు సార్లు ప్రజావాణి ధ రఖాస్తులపై సమీక్ష

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్





చివ్వెంల, మేజర్‌న్యూస్ : ప్రజావాణిలో ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, బిఎస్ లతలతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల సమ స్యలు వెంటనే పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. వారంలో రెండు సార్లు అర్జీదారుల సమస్యలపై అధికారులు సమీక్షలు నిర్వహించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో రెవిన్యూశాఖకు 68, డి ఆర్‌డిఓ 07, డిపిఒ 6, ఇతర శాఖలకు సంబంధించిన 27 దరఖాస్తులు 108 అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి. మధుసూధన్ రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ అశోక్, సిపిఏ కిషన్, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంఓ శర్మ, ఇంజనీరింగ్ అధికారులు, అర్జీదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

*నల్గొండ జిల్లా బ్యూరో*



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డే భాగంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 80 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్త భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ మస్యల పైన వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఫిర్యాదు దారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మున్సిపల్ కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు గుమిడెల్లి పరశురాములు కోరారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీజుల నియంత్రణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కమిటీ సభ్యులు మర్రి కమల్‌నాథ్, ముక్కర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రంనకు శంకుస్థాపన చేసిన ఎలిమినేటి సందీప్



భువనగిరి మేజర్‌న్యూస్‌ః15వ ఆర్దిక సంఘం నిధుల నుండి రూ॥20లక్షలు మండల పరిదిలోని వీరవెల్లి గ్రామములో ఆరోగ్య ఉప కేంద్రంను శంకుస్దాపన చేసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి .ముందుగా భూమి పూజ నిర్వహించి, కొబ్బరికాలయలను కొట్టి ప్రారంబించారు.ఈ కార్యక్రమములో స్దానిక జెడ్‌పిటిసి బీరు మల్లయ్య, స్దానిక ఎంపిపి నరాల నిర్మాల,ఎంపిటిసి కంచి లలిత మల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

# రైతు రుణమాఫీ 2 లక్షలు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం

## ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేస్తా : ఎమ్మెల్యే



నూతనకల్, మేజర్‌న్యూస్ : రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆ దిశగానే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీని ప్రకటించిందని అన్నారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు రానున్నట్లు ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. మండల కేంద్రం నుండి చిల్పకుంట్ల మీదుగా తిమ్మాపురం గ్రామం వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని, మండల కేంద్రం నుండి అలుగునూర్ గ్రామానికి రోడ్డు నిర్మాణం పనులు చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి ఎస్సారెస్పీ కాలువ ద్వారా వచ్చి నీరు అందడం లేదని రైతులు తెలియజేయడంతో కాలువను స్వయంగా పరిశీలించి నీరు రాకపోవడానికి గల కారణాలను తెలుసుకొని రైతులకు నీరు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కనుమరుఘవుతున్న పార్టీలలో బిఆర్ఎస్ పార్టీ త్వరలో చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, స్థానిక ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ, మద్దిరాల మండల పార్టీ అధ్యక్షుడు అవిలమల్లు యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాయకులు లింగాల రామచంద్రయ్య, జటంగి గణేష్ యాదవ్, జహంగీర్, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ప్రజావాణి



శాలిగౌరారం మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామల నుండి 44 దరఖాస్తులు రావడం జరిగిందని, మండల ప్రత్యేక అధికారి ఏడిఎ రామారావు నాయక్ తెలిపారు. గ్రామాలలో ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడం కోసం ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇదే విధంగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ప్రజల యొక్క సమస్యలు జిల్లా కేంద్రానికి వెళ్లకుండా ఇక్కడే పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకుంటే 15 రోజులలో సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అన్వర్ హుస్సేన్, ఎంపిడీవో రేకల లక్ష్మయ్య, మండల వైద్యాధికారి సూర్య శిల్ప, ఎంపీవో పద్మ, ఏపిఎం జానకి, విద్యుత్ ఏఈ శ్రీధర్, వెటర్నరీ డాక్టర్ శరణ్య, అంగన్వాడీ సూపర్‌వైజర్లు జ్యోతి, భవానితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇటుకులపహాడ్ పాలసంఘం చైర్మన్‌గా కన్నం సత్తయ్య



శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కన్నం సత్తయ్య ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన గైగుల్ల సంతోష్, మర్యాద వెంకన్న గెలుపొందారు. ఎన్నికల అధికారిగా చివుట మల్లయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాంచాని నాగరాజు, నాయకులు గైగుల్ల అవిలయ్య కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.

# ఎంఈఎఫ్ జిల్లా ఇంఛార్జ్‌గా ఇంజ మహేష్ మాదిగ

రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్ మాదిగ యాదాద్రి భువనగిరి జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య (ఎంఈఎఫ్) జిల్లా ఇంచార్జీగా, నియామకమయ్యారు. ఉస్మానియా యూనివర్సిటిలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మచ్చ దేవేందర్ ప్రసాద్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మాదిగ



ఉద్యోగుల పక్షాన నిరంతరం పోరాడుతానని, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, రాష్ట్ర ఎంఈఎఫ్ నాయకులకు గట్టు మల్లయ్య మాదిగ, యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్, పి.ఎమ్మెస్ఎఫ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చే కార్యక్రమం ఈ ప్రజావాణి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ రూరల్, మేజర్‌న్యూస్ ః సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మండల స్థాయి ప్రజావాణజ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వేములపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పాల్గొని మండల అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడి ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో ప్రారంభించిన విషయం తెలిసిందే. గతంలో జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో అందరికి చేరువ కావాలనే ఉద్దేశ్యంతో మండల కార్యాలయంలో నిర్వహించాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారు. కావున ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపిడివో, మండల ఉన్నత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలకేంద్రానికి చెందిన సిపిఎం పట్టణ కార్యదర్శి టంటం వెంకటేష్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించాడు.వెంకటేష్ నిరుపేద కుటుంబానికి చెందడంతో విషయం తెలిసిన వెంటనే ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి వెంకటేష్ పార్థివదేహాన్నికి పూలమాల నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో హోలియదాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్,ఎంపీటీసీ టంటం భార్గవ్,పిట్టల శ్రీనివాస్, ఉప్పలాంచి రమేష్,కాసుల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పలాంచి శ్రీకాంత్‌తో పాటు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తొలి అన్న క్యాంటీన్ ప్రారంభం

- మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన జెనెక్స్ అమర్
- తెలుగు రాష్ట్రాల్లో తేదేపా బలోపేతానికి కృషి చేస్తాం
- చంద్రబాబు స్ఫూర్తిగా సిబిఎన్ ఫోరమ్ కొనసాగుతుంది





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయిన అన్న క్యాంటీన్ తెలంగాణలోని హైదరాబాద్ లో ఏర్పాటైంది. సి.బి.యన్. ఫోరం ఫౌండర్, ప్రధాన కార్యదర్శి జెనెక్స్ సంస్థ అధినేత జెనెక్స్ అమర్ మాదాపూర్‌లోని 100 ఫీట్ ఎక్స్ రోడ్స్ లో ఈ క్యాంటీన్ ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో అన్న క్యాంటీన్‌ను జెనెక్స్ అమర్ పలువురు ప్రముకులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జెనెక్స్ అమర్ మాట్లడారు. పేదల ఆకలి తీర్చాలని...ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు నిరుపేదల ఆకలి తీర్చి రాష్ట్ర ప్రజల ఆదరణ పొందాయన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీకి పేరొస్తుందనే కడుపు మంటతో పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూసేసిందని ఆరోపించారు. చంద్రబాబు స్ఫూర్తితో తనకు జన్మనిచ్చిన తెలంగాణలో సైతం ఆకలిదప్పులతో ఏ ఒక్కరూ బాధపడకూడదనే బృహత్తర లక్ష్యంతో తాను తన వంతుగా అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశానన్నారు. జూలై మొదటి వారం నుండి క్యాంటిన్ కార్యకలాపాలు అందుబాటులోకి వస్తాయన్నారు.

తెలుగుదేశం అధినేత చంద్రబాబును అప్పటి వైకాపా ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం తదనంతర పరిణామాల్లో భాగంగా గత నవంబరులో ఊపిరిపోసుకున్న సిబిఎన్ ఫోరమ్ ఇక ముందు కూడా పలు సేవా కార్యక్రమాలతో ముందుంటుందని ఫోరమ్ వ్యవస్థాపక జనరల్ సెక్రటరీ జెనెక్స్ అమర్ స్పష్టం చేశారు. పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాలంటే చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రి చేయడం తప్ప మరో మార్గం లేదని నిర్ణయించుకుని మరో చంద్రబాబు అభిమాని సుమిత అధ్యక్షురాలుగా, తాను వ్యవస్థాపక జనరల్ సెక్రటరీలుగా వ్యవహరిస్తూ ఓ స్వచ్ఛంద సంస్థగా సిబిఎన్ ఫోరమ్ కు రూపకల్పన చేశామన్నారు. అనంతరం ఆంధ్ర అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించామన్నారు. ఎన్నికల్లో వైకాపాకు పూర్తి పట్టున్న 36 రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో కేవలం ఒక్కటి మాత్రమే తేదేపా గెలువగా, తాము వాటినే ఎంచుకుని పట్టుదలగా పనిచేసి వాటిలో 32 నియోజకవర్గాల్లో తేదేపా గెలుపునకు దోహదం చేశామన్నారు. ఈ నేపథ్యంలో వారి విజయం పట్ల అభినందన పూర్వకంగా ఆ 32 నియోజకవర్గాల్లో విజేతలైన తెలుగు దేశం ఎమ్మెల్యేలను జులైలో విజయవాడలో ఒకే వేదిక మీద తాము సన్మానిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ, ఎన్టీయార్, చంద్రబాబుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఫోరమ్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు అనంతరం అమర్ తోపాటు పలువురు అతిధులు కలిసి కేక్ చేశారు.

## శానిటేషన్ సమస్యకు ప్రత్యేక ప్రణాళిక

### కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో నెలకొన్న శానిటేషన్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు, సోమవారం డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్తా నగర్, విరాట్ నగర్ ,వెంకట్ సాయి కాలని ,డి ఆర్ డి ఎల్ రోడ్ లో శానిటైజేషన్ డిఈ వెంకటేశ్వర్లతో కలిసి కార్పొరేటర్ సుజాత నాయక్ పర్యటించి పలు సమస్యలపై చర్చించారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోను ఉపయోగించుకోవాలని చెత్తను రోడ్లపై పడ వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటైజేషన్ సిబ్బంది నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్లో బోయిన్పల్లి కి చెందిన శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ బోయిన్పల్లి వారి సౌజన్యం లో హెల్త్ క్యాంప్ ని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి డివిజన్లోని ప్రతి బస్తీలో వారం పది రోజులకు ఒకసారి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన బిపి షుగర్ థైరాయిడ్ కంటి సమస్యలని చెక్ చేయించి మరొక అవసరమైతే రుచికిత కూడా చేపించే ఏర్పాట్లు చేయించడం జరుగుతుందని అన్నారు. కాబట్టి ప్రజలు దీని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ప్రజలను కోరారు

ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర హాస్పిటల్ ప్రతినిధి సునీల్, శశి, బాగయ్య, సురేందర్ నాయుడు, సలావుద్దీన్, బాలమణి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు లు ఆయనకు పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌరాణిక రంగస్థల పద్యాల పోటీలు

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బాలలకు ,యువతీయువకులకు పౌరాణిక రంగస్థల పద్యాల పోటీలను చిమ్మపూడి ఫౌండేషన్ నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీరా మమూర్తి చిమ్మపూడి ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. 8,9, 10విద్యార్థులు –జీనియర్ కేటగిరి– ఇంటర్ డిగ్రీ, బీటెక్ ,ఎంబీఏ,ఎంసీఏ–సీనియర్ కేటగిరీల్లో పోటీలు ఉంటాయన్నారు.తెలంగాణలోని యువతీయువకులకు మాత్రమే ఈ పోటీ వర్తిస్తుందన్నారు.జూలై 2లోగా అభ్యర్థులు తమ వివరాలను పంపి ఉచితంగా ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. 97041 77270 నెంబర్‌కు మరిన్నివివరాలకై సంప్రదించాలని చిమ్మపూడి ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

## సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో జిహెచ్ఎంసి వార్డ్ ఆఫీసులో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వచ్చే వర్షాకాలం లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు. అదేవిధంగా మంజూరైన రోడ్లు సివరేజ్ లైన్స్ వీలైనంత త్వరలో కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లో వార్డ్ ఆఫీసర్ వాహిద్ అలీ, ఏఈ ఆశ , హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ ప్రియాంక, సి ఓ సుజాత, ఎస్ఆర్పి వినాయకాంత్, హార్టికల్చర్ సూపర్వైజర్ దివ్య , వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, ఎంటమాలజీ సూపర్వైజర్ నరేష్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ లైన్మెన్ భద్రయ్య పాల్గొన్నారు.

## జానపదమ్..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భారత్ వికాస్ పరిషత్ సౌజన్యంతో ,శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ యువ కళా వాహిని ఆధ్వర్యంలో జానపద ప్రదర్శన కార్యక్రమం భారత్ వికాస్ పరిషత్‌లో ఘనంగా జరిగింది.యువకళావాహిని అద్యక్షులు లంక లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కవి విశ్లేషకులు పి.ఎన్ మూర్తి ముఖ్య అతిథిగా విచేయగా ,ప్రముఖ కథక్ గురువు అంజుబాబు,ప్రముఖ కూచిపూడి కళా కారిణి డా.అనురాధ,సినీ నటి గాయత్రి భార్గవి లు అతిథులుగా విచ్చేసి కళా కారులను సత్కరించారు.

## లక్ష్మీసామ్రాజ్యంకు అభినందన



నార్త్అమెరికా లాస్ వేగాస్ లో నర్రాలక్ష్మీ సామ్రాజ్యం ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ లో గోల్డ్ మెడల్ సాధించారు.ఆంధ్ర సీఎం నారాచంద్రబాబు నాయుడు అభినందించారు. మంత్రి నారా లోకేశ్,కేంద్రమంత్రి పి.చంద్రశేఖర్‌లను కూడా కలిసారు.

–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

సూర్య




# బైపాస్ రోడ్డు ఆప్షన్ 3ను రద్దు చేయాలి

## జులకంటి రంగా రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలో 565 జాతీయ రహదారి నిర్మాణంలో ప్రతిపాదించిన ఆప్షన్ 3ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణానికి 565 రహదారి బైపాస్ రోడ్డు మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ హైవేస్ ఆర్ అండ్ బి వారి ప్రతిపాదనలు ఒకటి, రెండు, మూడు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు తక్కువ నష్టం జరుగుతూ ఎక్కువ ప్రయోజనాలు కలిగే ఒకటి, రెండు ఆప్షన్ ప్రతిపాదనలను పంపకుండా పేద మధ్యతరగతి ప్రజల నివాసాల ఇండ్లు, ప్లాట్లు నష్టం జరిగే మూడవ ప్రతిపాదన పంపడం సరైనది కాదని సిపిఎం అభిప్రాయపడుతుందని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయదారులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పైసా పైసా కూడా పెట్టుకుని ప్లాట్లు కొనుక్కున్న వారికి నష్టం జరిగే విధంగా ఉన్నదని అన్నారు. కొంతమంది రాజకీయ నాయకుల ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ఉన్న మూడవ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఒకటి లేదా రెండు ఆప్షన్ల ఎంపిక చేసుకోవడం ద్వారా వ్యవసాయ భూములు మాత్రమే భూసేకరణ జరుగుతుందని దాని ద్వారా ఆ ప్రాంత భూములు ధరలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని, పారిశ్రామికంగా హెూటల్స్, మెకానిక్ షెడ్లు, షోరూమ్స్, ఇతర స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ రావడంతో పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. తక్కువ నష్టంతో ఎక్కువ ప్రయోజనాలు ఉన్నటువంటి ఆప్షన్ ఒకటి, రెండును ఎంపిక చేసుకోకుండా ఆప్షన్ మూడును ఎంపిక చేసుకోవడం వలన 2780 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రోడ్ల విస్తరణ విషయంలో సంబంధిత ఆర్ అండ్ బి మంత్రి జోక్యం చేసుకొని ప్రజలకు ఎక్కువ నష్టం జరిగే ఆప్షన్ మూడు ప్రతిపాదనను ఉపసమరించుకొని, తక్కువ నష్టంతో ప్రజలకు ఎక్కువ మేలు జరిగే ఒకటి లేదా రెండు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపి 565 నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల బాధితులతో కలిసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,పట్టణ కార్యదర్శి యం డి సలీమ్, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పుచ్చకాయల నర్సిరెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు ఉట్కూరి నారాయణరెడ్డి, పట్టణ నాయకులు అద్దంకి నరసింహ కుంభం కృష్ణారెడ్డి, దండెంపల్లి సరోజ, గాదె నర్సింహ, సలివొజు సైదాచారి,మారగొని నగేష్, బాధితులు శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పుష్పలత విజయలక్ష్మి కవిత కలమ్మ బలరాం శివ జగన్ రామకృష్ణ హరీష్ మంజుల భవాని సింగం లింగయ్య పాల్గొన్నారు.

# నూతన ఎస్పీని సన్మానించిన జగిని వెంకన్న



నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్ : నల్లగొండ జిల్లా నూతన ఎస్పీ శరత్‌చంద్ర పవార్ బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను జగిని టెక్స్‌టైల్స్ అధినేత జగిని వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి బొకే, చేనేత శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గత 65 సంవత్సరాల నుండి వస్త్ర వ్యాపారం చేస్తూ, ప్రజల మన్ననలు అందుకుంటున్న జగిని సేవల గురించి, ప్రతి సంవత్సరం ఎస్పీ ఆఫీస్ గేట్ దగ్గర చలివేంద్ర ఏర్పాటు, రోడ్ బారికేడ్స్ సిట్టింగ్ బెంచెస్, మట్టి వినాయక విగ్రహాల పంపిణీ గురించి వివరించారు. అలాగే జగిని దంత వైద్యశాల ద్వారా బీదవారికి ఉచిత ట్రీట్‌మెంట్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జగిని వెంకన్నను అభినందించారు.

# అర్హులైన ప్రైవేట్ టీచర్స్‌కి ఇండ్లు కేటాయించాలని కలెక్టర్‌కి వినతి

## తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టె నాగరాజు యాదవ్



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇల్లు పనిగిరి రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించాలని సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం గొట్టె నాగరాజు యాదవ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసి ప్రైవేట్ టీచర్లలో కనీసం 60 శాతం మందికి ఉండటానికి ఇల్లు లేవని, వారికి ఇండ్లను కేటాయించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మన్నెం నాగరాజు, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఎన్ఎస్‌యుఐని బలోపేతం చేయాలి

## గుమ్మల మోహన్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు ఎన్ఎస్‌యుఐ బలోపేతంతో పాటు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎన్ఎస్‌యుఐ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ విద్యార్థుల రాజకీయాలకు తొలిమెట్టని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ఎస్ యుఐలో పనిచేసే విద్యార్థులు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘంలో క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో మంచి అవకాశం వస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున ఎన్ఎస్ యుఐ విద్యార్థుల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ పట్టణ నూతన కమిటీని ప్రకటించి వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి. నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సాయితేజ్, జిల్లా కార్యదర్శి బైరు ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షుడు మనిమద్దె సాయిరాం, పట్టణ అధ్యక్షుడు కొండా శరత్, జి సాయి తదితరులు పాల్గొన్నారు.

**ఎన్ఎస్‌యుఐ పట్టణ నూతన కమిటీ**

ఎన్ఎస్ యుఐ నల్గొండ పట్టణ నూతన కమిటీని సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. నూతనంగా ఎన్నికైన వారికి నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి నియామక పత్రాలను అందజేసి అభినందించారు. ఎన్ఎస్ యుఐ పట్టణ ఉపాధ్యక్షులుగా పి.గురువేందర్, ఎస్.కె అనీఫ్, ప్రధాన కార్యదర్శిగా కే శ్రీకాంత్, సిహెచ్ సంకీర్త్ రెడ్డి, ఆర్.మణికంఠ, కార్యదర్శులుగా సిహెచ్ మీ, వి.వరుణ్ తేజ్, సిహెచ్.సునీల్, కోఆర్డినేటర్లుగా ఎన్.నిఖిల్, వి.సతీష్‌లను నియమించారు.

## 13-బి పోర్టరీ సంతకంతో సాదా దస్తావేజు సృష్టించి పట్టా మార్పిడి చేసిన వారిపై చర్య తీసుకొని

# న్యాయం చేయాలని ప్రజావాణిలో వినతి




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన మేక పురుషోత్తం రెడ్డి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, తహసీల్దార్ ఏం.నరేందర్‌లకు మొదటి పిర్యాదును అందజేస్తూ న్యాయం చేయాలని వేడుకున్నారు. తనకు కల్వకుంట్ల గ్రామంలో కల్వకుంట్ల రెవిన్యూ గ్రామములో ఖాతా నెం.126, పాస్ బుక్ నంబర్ టి28180180085 లలో సర్వేనెం.8,9,13, 40లలో మొత్తము ఎ. 0-31 గుంటల భూమి కలిగివున్నానని తెలిపారు. ఇట్టి భూమి 2020 సంవత్సరము వరకు నాకు పట్టా కలదు అని పేర్కొన్నారు.ఇట్టి భూమికి తప్పుడు 13-బి సృష్టించి, తేది. 29-02-2018 నాడు అప్పటి తహశీల్దారు, డిప్యూటి తహశీల్దారు, ఆర్.ఐ., పి.ఆర్.ఓలు కలిసి పుల్కరం సైదులు, పుల్కరం హనుమంతులకు 13-బి సృష్టించి పట్టా మార్పిడి చేసినారని ఆరోపించారు.13-బి నమూనాలో పోర్టరి సంతకముతో సాదా దస్తావేజు సృష్టించిన రెవిన్యూ అధికారులు, మేక మధుసూధన్ రెడ్డి, పుల్కరం సైదులు, పుల్కరం హనుమంతు మేక సత్తిరెడ్డి, పాశం యాదగిరి రెడ్డి మరియు ఇతరులు కలిసి సాదా దస్తావేజు సృష్టించి నా సంతకమును పోర్టరీ చేసి బి/1503/2016, బి/1504/2016 ద్వారా 29-02-2018న పట్టా మార్పిడి చేసినారని అవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై మునుగోడు పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయగా తేది 07-11- 2023న కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 163/2023గా రిజిస్టర్డ్ చేశారని వారిపై వెంటనే వారిపై చట్ట రీత్యా తీసుకొని న్యాయ చేయాలని అధికారులను వేడుకున్నారు. 29.02.2018 సంవత్సరంలో లేని రోజు నాడు కూడా అధికారి తప్పుడు 13 బి సృష్టించడం గమనార్హం.

# ప్రభుత్వ భూములు ఇళ్లకు ఇవ్వాలి : పాలడుగు నాగార్జున

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ మండలం లో ప్రభుత్వం ఇళ్ల స్థలాల కొరకు భూములు కొనుగోలు చేసిందని నేటికి పంపిణీకి నోచుకోలేదని వెంటనే అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారము మండల గ్రీవెన్స్ డే లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నల్లగొండ జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లను కేటాయించి మండల స్థాయిలో గ్రీవెన్స్ డేలు నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. పేదల నుండి వచ్చిన దరఖాస్తులను పరిష్కారానికి నోచుకునే విధంగా ప్రయత్నం చేయాలని గతం లాగా బుట్ట దాఖలు చేయకూడదని అన్నారు. నల్లగొండ మండలంలో అప్పాజీపేట దోమలపల్లి అన్నారెడ్డి గూడెం రసూల్ పురం అన్యపర్తి జీకే అన్నారం ముశంపల్లి గ్రామాలతోపాటు ప్రభుత్వ భూములు ఉన్న అన్ని గ్రామాలలో పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. నల్లగొండ మండలం పెద్ద సూరారం పరిధిలో 540 సర్వే నెంబర్లు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అన్యాక్రాంతం కాకముందే పెద్ద సూరారం రామారం చందనపల్లి గ్రామాల ఇండ్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ దొండ కృష్ణారెడ్డి కొండ వెంకన్న బోల్లు రవీందర్ మల్లె బోయిన రామలింగయ్య కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# వాన కాలానికి సిద్ధం

## మున్సిపల్ చైర్‌పర్సన్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ మున్సిపల్ ఆఫీస్‌లో సోమ వారం వర్షా కాలం ప్రారంభమైనవేల అన్ని విభాగాల పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు, వీధి దీపాల,ఇన్చార్జిలు మరియు వార్డ్ ఆఫీసర్లతో మీటింగ్ నిర్వహించిన యాదాద్రి మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ చిన్నపిల్లలు వృద్ధులు మహిళలకు ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మరియు డయేరియా, మొదలగు వ్యాధులు తొందరగా సోకుతాయి కాబట్టి యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్, కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇంచార్జ్ కిరణ్ బాబుతో వాటర్ ఇంచార్జు అంబేద్కర్‌కి, ఎలక్ట్రికల్ వాళ్లకు ప్రతి ఒక్క వార్డ్ ఆఫీసర్‌కు ఈ వర్షాకాలం సందర్భంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుద్ధ్యన్ని చక్కగా నిర్వహించాలని త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని వర్షాకాలంలో కరెంట్ అంతరాయాలు ఉంటాయి. కాబట్టి లైటింగ్ చక్కగా నిర్వహించాలని ఈ మీటింగ్ చేపట్టడం జరిగింది.

# ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

## వంగూరి రాఖీ






నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ మెగా డీఎస్సీనీ వెంటనే విడుదల చేయాలని నాంపల్లి టిఎస్‌పిఎస్‌సి వద్ద నిరసన తెలియజేస్తున్న విద్యార్థులకు మద్దతు తెలుపుతున్న బీజేవైఎం రాష్ట్ర నాయకులపై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మ దగ్ధ కార్యక్రమం చేయడానికి వెళుతున్న జిల్లా అధ్యక్షులు వంగూరు రాఖిని, యువమోర్చా నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి టూ టౌన్‌కు తరలించడం జరిగింది. దానికి నిరసనగా యువమోర్చా కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తంచేసి బయటాయించి వారిని వెంటనే విడుదల చేయాలని బస్టాండ్ వద్ద గల సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ ఆద్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ మాట్లాడుతూ గ్రూప్ 1 ఉద్యోగలలో మెయిన్స్ కు 1:100. క్వాలిఫై చేయాలి, గ్రూప్ 2, 3, ఉద్యోగలలో అదనంగా పోస్టు పించాలి, అదే విదంగా 25 వేల టీచర్ పోస్టులతో మెగా డిఎస్సిని ప్రకటించాలి మరియు జాబ్ క్యాలెండర్ ను రిలీజ్ చేయాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాడుతో నిరుద్యోగులకి బంగారు భవిష్యతు ఉంటదనుకుంటే గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయం జిల్లాల పేర్లు ఎమ్మెల్యేల జీతాలు మార్పు చెందుతున్నాయి. కాని, ఉద్యమాలు చేసి రాష్ట్రం కోసం అత్మబలిదానం చేసిన నిరుద్యోగులకు ఎలాంటి జీవితంలో మారిందిలేదు. నోటిపికేషన్ లేక వయిస్సు పరిమితిని కోల్పుతు మనో ఆవేదన కు గురి అయితున్నరు దానితో రాష్ట్ర ప్రభుత్వంన్ని బీజేవైఎం జిల్లా పక్షన డిమాండ్ చేసున్నము. నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతున్న జిల్లా నాయకుల ను అరెస్టు చేయడం " సిగ్గు చేటు, ఈ అరెస్టులతో మా ఉద్యమంన్ని ఆపలేరు అని బీజేవైఎం నిరుద్యోగుల పక్ష పోరాటంకు సిద్ధంగా ఉన్నాము అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిది చిత్రంచర్ల అభిలాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం చాలా సిగ్గుచేటు, రాష్ట్ర భవిష్యత్తును మార్చే విద్యకు మంత్రి లేడు కానీ రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మద్యానికి మాత్రం మంత్రి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పక్క పార్టీ ఎమ్మెల్యేల చేరికలపై ఉన్న శ్రద్ధ రేవంత్ రెడ్డికి ప్రభుత్వ పాఠశాల బలోపేతం పై లేదు, జిల్లా నాయకత్వాన్ని ముందస్తు అరెస్టు చేయడం చాలా సిగ్గుచేటుని అరెస్టునే ఖండిస్తున్నాను. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శులు సంగపాక రాంబాబు పెదమాం భరత్, జిల్లా ఉపాధ్యక్షులు ముంత సైదులు, నేరెళ్ల అజయ్, జిల్లా కార్యదర్శి భరత్, అదికార ప్రతినిధి, కానుగు గోపి, అసెంబ్లీ కన్వీనర్ లోహిత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దుబ్బాక సాయి, పట్టణ ఉపాధ్యక్షులు చిట్యాల గోపిరెడ్డి, పట్టణ కార్యదర్శి వంశీ, అనిల్, కానుగు నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి మండల ప్రజావాణి

## నల్లగొండ కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

### పథకాల అమలులో పంచాయతీ కార్యదర్శిలది ముఖ్యమైన పాత్ర






చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎక్కడి సమస్యలకు అక్కడే పరిస్కారం కావాలని ,గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం కావాలి అని - జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. చింతపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ మండల స్థాయిలో మొదటి సారి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ప్రజావాణి లో భాగంగా చింతపల్లి మండల ప్రజా వానికి హాజరైన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి. మండల స్థాయి ప్రజావాణి పై మండల అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి సోమవారం రెగ్యులర్‌గా ప్రజావాణి నిర్వహించాలి. ప్రతి ఫిర్యాదును క్షున్నంగా చదవాలి. పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరించాలి. లేకుంటే పిర్యాదుదారుకు స్పష్టంగా చెప్పాలి. ప్రతి సోమవారం మధ్యాహ్నం పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించాలి. ఆ సమావేశంలో రాబోయే వారం నెలలో చేయాల్సిన పనులు చర్చించాలి. ఎన్నికల వల్ల రెగ్యులర్ కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడింది. 6 నెలల తర్వాత తిరిగి పాలనపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం కలిగింది. కొత్త ప్రభుత్వం ప్రజా పాలన పథకంకింద వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నది. ఇదివరకే ఉచితబస్సు, గృహజ్యోతి, ఆరోగ్య శ్రీ, పథకాలు అమలు చేసింది. తక్కినవి కూడా అమలు చేయడం జరుగుతున్నది. ప్రజాపాలన కింద లబ్ది నేరుగా లబ్ధిదారుకే వెళ్ళాలి. మండల, గ్రామ స్థాయిలో రెగ్యులర్ శానిటేషన్, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలి. ప్రజాపాలన పథకాల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రతి గ్రామంలో ప్రజాపాలన కింద లక్ష్యాన్ని నిర్దేశించాలి. ధరణి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. నిజమైన రైతు పట్టా కోసం ఇబ్బంది పడరాదు. పథకాల అమలులో పంచాయతీ కార్యదర్శిది ముఖ్య పాత్ర. ఆయా పథకాల కింద గ్రామ స్థాయిలో లబ్ధిదారులను గుర్తించాలి. పంచాయతీ కార్యదర్శికి 2 నెలల్లో గ్రామం పై, భూములు అన్నింటి పై పట్టు రావాలి. గ్రామ పంచాయతీ టీమ్ చురుకుగా పని చేయాలి. టీమ్‌కు గ్రామంలోని ప్రతి వ్యక్తి పై అవగాహన కలిగి ఉండాలి. గ్రామ స్థాయిలో కానివి మండల స్థాయికి రావాలి. గ్రామ పంచాయతీ టీమ్ బలోపేతం కావాలి. రానున్న రోజుల్లో పంచాయతీ కార్యదర్శి పాత్ర చాలా ముఖ్యమైనది. గ్రామ పంచాయతీలో మినీ సెక్రటేరియట్ లాగా పని చేయాలి. ప్రతి అంశం పై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇస్తాం. మీకు చేయుతగా మేముంటాం. గ్రామ పంచాయతీలో జరిగే పనులు సవ్యంగా జరగాలి.ఎలాంటి ఫిర్యాదులు రావద్దు. ప్రజల వద్దనుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించిన జిల్లా కలెక్టర్. గ్రామ పంచాయతీ కార్యదర్శులను తన వద్దకు పిలిపించుకుని సమస్యల పై చర్చించి చర్యలు తీసుకున్న కలెక్టర్. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్.డి.ఓ.శ్రీరాములు, మండల ప్రత్యేకాధికారి డి డబ్ల్యు ఓ.సక్కుబాయి, తహసీల్దార్ పి.విజయకుమార్, ఎంపిడివో సుజాత, ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, మండల అధికారులు, చింతపల్లి ఎస్సై బి.యాదయ్య, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, నల్లగొండ డిపిఆర్ఓ తదితరులు ఉన్నారు.

# ఏక కాలంలో 2 లక్షల ఋణ మాఫీ పై రైతన్నలు సంబరాలు

## - సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఏక కాలంలో 2 లక్షల ఋణ మాఫీ చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల మండలంలోని సింగారం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు సీపీఐ నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దేప జాన్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు సోమగాని సంతోష్, పొగుల జానకి ప్రకాష్, జిల్లా లక్ష్మమ్మ వెంకటేశం, మాజీ ఉప సర్పంచులు జంగం రాములు, వట్టి వెంకట్ రెడ్డి, నాయకులు కుంభం భూపాల్ రెడ్డి, గుంటుక కృష్ణయ్య, కట్టుముళ్ల నారాయణ రెడ్డి, కుంభం వెంకట్ రెడ్డి, సోమగాని రమేష్, నకరికంటి మారయ్య, పగిళ్ళ శ్రీనివాస్, కొంపల్లి యాదయ్య, పిట్టల శ్రావణ్ కుమార్, గజ్జల నరేందర్, కోడి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలి

## సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః మేళ్లచెరువు, చింతలపాలెం మండలం ప్రియా సిమెంట్, జువారి సిమెంట్ లోడింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ నోటీసు ఇచ్చారు. దొండపాడు సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల జిల్లా మండల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# అడిగే దాడులా---ఆరెస్టులా


## - శ్రీ చైతన్య స్కూల్‌ను మూసివేసిన అధికారులు

## - పల్లగొర్ల మోదీరాందేవ్



భువనగిరి(చౌటుప్పల్), మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏలాంటి అనుమతులు లేకుండ ఇష్టారాజ్యంగా శ్రీ చైతన్య స్కూల్‌ను నడుపుతున్న విషయంను తెలుసుకున్న బీసీ విద్యార్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆద్వర్యంలో సోమవారం సంబందిత అధికారులతో కలసి మూసివేయించడం జరిగినది. ఈ సందర్భంగా మోదీరాందేవ్ మాటలాడుతు విద్యార్ధుల రక్తం తాగుతున్న ప్రైవేట్ స్కూల్స్ అని అన్నారు. సోమవారం పాఠశాలను విద్యార్ధి సంఘం ఆద్వర్యంలో సందర్శించినప్పుడు పాఠశాలలో ఏలాంటి అనుమతులు లేకుండ పుస్తకాలను అమ్మడం జరిగినది తెల్పారు. విషయంనుఅడిగితే స్కూల్‌కు సంబందించిన వ్యక్తులు బీసీ సంఘం నాయకులపై మరియు విద్యార్ధుల తల్లిండ్రులపై దాడులకు దిగినారని, కాని విద్యార్ధుల సమస్యలపై తాము శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంను అడుగుతుంటే, వారే దాడులకు దిగి, అక్కడ యుద్ద వాతవరణం ఏర్పాడినది. పోలీస్‌లు రంగ ప్రవేశం చేసి ఆరెస్టుచేయడం జరిగినది. అరెస్టు అయిన వారిలో బీసీ విద్యార్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, సంఘం మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కొండే కోటేశ్వరీలను ఆరెస్టు చేసినారు. ఈ విషయంను బీసీ సంఘం నాయకులు జిల్లా విద్యాదికారి నారాయణరెడ్డికి ఫిర్యాదు చేయగా ఎంఈఓ నాగేశ్వర్‌రెడ్డిని శ్రీచైతన్య స్కూల్ పంపి, వాచారణ చేసి ప్రభుత్వ నుండి ఏలాంటి అనుమతులు లేని సందర్బంగా సీజ్ చేసారు. 2005 ఫీజు నియంత్రణ చట్టం ఉన్న ప్రైవేట్ స్కూల్స్ వివిధ రకాల పేర్లతో విద్యార్ధుల నుండి అధికంగా ఫీజులను వసూలు చేస్తున్నాయని తెల్పారు. అలాంటి ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్ధి సంఘం తరుపున సంబందిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రదాన కార్యదర్శి కట్ట నాగరాజు, సురేందర్, విష్ణుమూర్తి, మల్లేశ్వరి, మానస పాల్గోన్నారు.

# అదనపు రెవిన్యూ కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసిన రమావత్ బాలు



అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః మండల కేంద్రానికి వచ్చిన అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్‌ను కలిసి అడవిదేవులపల్లి మండలంలో ఉన్న వివిధ గ్రామ పంచాయతీలలో ఉన్న రెవిన్యూ సమస్యలను కలెక్టర్‌కి వివరించడం జరిగింది. అదేవిధంగా పట్టాదారు పాసుపుస్తకాలు అసైన్డ్ ల్యాండ్ కబ్జాలో ఒకరు, పట్టదారు బుక్‌లో ఇంకోకరు ఉన్నారు. కొంతమంది రైతులకు భూమి ఉండి పాస్ పుస్తకాలు లేవన్నారు. అసైన్డ్‌మెంట్ కమిటీ ఇంతవరకు వేయలేదని, వెంటనే కమిటీలు వేయాలన్నారు. ముందుగా అడవిదేవులపల్లి నుండి విలేజ్ వైజ్ సర్వేచేయించాలి అన్నారు. అర్హులందరికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీ రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చొల్లేటి ట్రస్ట్ ఆధ్వర్యంలో

# పేద విద్యార్థులకు బ్యాగులు, పెన్సిళ్లు పంపిణీ

దేవరకొండ మేజర్ న్యూస్ః మండలంలోని కట్టకొమ్ము తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ఉన్నటువంటి పేద విద్యార్థులకు చొల్లేటి ట్రస్ట్ సౌజన్య సహకారంతో చొల్లేటి భాస్కరాచారి పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పెన్సిళ్లను అందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర





కార్యదర్శి, సామాజికవేత్త డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ శివయ్య, తదితరులు విద్యార్థులకు పెన్సిల్, పెన్నులు, బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోటి ప్రపంచాన్నే జయించవచ్చని, నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. వీరి వెంట తిరుమల రావు, చొల్లేటి మణికంఠ ఉన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల

# వినతి పత్రం అదజేసిన సీపిఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు

## దేవరకొండ నియోజకవర్గంలో ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలి

## సీపీఎం, ఎస్ఎఫ్ఐ



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః సీపీఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపిఎం, ఎస్ఎఫ్ఐ కార్యదర్శిలు నల్ల వెంకటయ్య, బుడిగ వెంకటేష్ మాట్లాడుతే ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. తక్షణమే అధికారులు ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాల తనిఖీ నిర్వహించి నిబంధనలకు విరుద్దంగా వ్యవహరిస్తున్న వారిపై చట్టరిత్యీ చర్యలు తీసుకోవాలని కోరారు.

# సవడం నిరంజన్ మృతి బాధాకరం

## మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ మేజర్ న్యూస్ః మండలంలోని అంబటోనిగూడెం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు సవడం నిరంజన్ మృతి బాధాకరం అని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం నిరంజన్ మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వేముల రాజు, అడరపు హరికృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ, వెంకటయ్య సుమన్, తదితరులు ఉన్నారు.

# మండల చివరి వీడ్కోలు సర్వసభ్య సమావేశం



గరిడేపల్లి మేజర్ న్యూస్ః ఎంపిటిసిలు, ఎంపీపీ పదవీకాలం ఈ నెల 30తో ముగియనుండడంతో మండల చివరి, వీడ్కోలు సర్వసభ్య సమావేశాన్ని సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఎంపిపి పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికల్ని చదివి వినిపించారు. అనంతరం అన్ని గ్రామాల ఎంపిటిసిలు, ఎంపీపీ ఈ 5 సంవత్సరాలలో జరిగిన విషయాలు, అనుభవాల్ని పంచుకున్నారు. తమకు సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇరువురు పరస్పరం ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. అనంతరం అన్ని గ్రామాల ఎంపిటీసీలు, ఎంపిపి పెండెం సుజాత, వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల దంపతులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిడివో వనజ, తహసిల్దార్ కవిత, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# డైమండ్ హెచరీస్ కోడి పిల్లల తయారీ కంపెనీ మూసివేయాలి



మోత్కూర్ మేజర్ న్యూస్ః మండలంలోని పనకబండ గ్రామానికి సమీపాన కోడి పిల్లల తయారీ కంపెనీనీ మూసివేయాలని పనకబండ గ్రామస్తులు పై అధికారులకు తెలియజేయాలని గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. హెచరీస్ ఫాం ద్వారా గత రెండు నెలలుగా విపరీతంగా దుర్వాసన, ఈగలు రావడం జరుగుతుందని, దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు పరుగులు తీస్తున్న భువనగిరి ఎమ్మెల్యే



భువనగిరి మేజర్‌న్యూస్ః శాసన సభ ఎన్నికలు ముగిసిన వెంటనే పార్లమెంట్ ఎన్నికలు వచ్చి ఎన్నికల కోడ్ ఉన్నందున అబివృద్ధి పనులు ఆగిపోయినాయి. కోడ్ అయిపోయిన వెంటనే భువనగిరి ఎమ్మెల్యే తన భువనగిరి నియోజక వర్గం అబివృద్ధిపై దృష్టి సారించి, ఇప్పటికే నియోజక వర్గంలు పలు అబివృద్ధి పనులను ప్రారంబించారు. అందులో భాగంగా నియెజక వర్గంలో అసంపూర్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వలో మిగిలిపోయిన డబుల్‌బెడ్ రూం ఇండ్లను త్వరగా పూర్తి చేయాలన్న పట్టుదలతో సుమారుగా 641 డబుల్ బెడ్ రూంలకు రూ॥4.62 కోట్ల నిధుల కోసం రాష్ట్ర రెవిన్యూశాఖ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలసి వినతి పత్రంను ఇచ్చారు. ఈ సందర్బంగా మంత్రి సానుకూలంగా స్పందిచారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తెల్పారు.

# రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారికి జరిమానా



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీలోని రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులకు 2000 రూపాయల వరకు జరిమానాలు విధిం చిన హలియ మున్సిపల్ కమిషనర్ ఎం.డి.మున్వర్ అలీ, హాలియా ఎస్.ఐ సతీష్ రెడ్డి, పోలీసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎవరైనా నిబంధనలకు విరు ద్ధంగా రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేసే వ్యాపారస్తులకు జరిమానాలు విధిస్తామని హెచ్చరించిన మున్సిపల్ కమిషనర్, హాలియా ఎస్.ఐ వ్యాపారస్తులకు తెలియ పరచడం జరిగినది.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి దక్కాలని పొర్లుదండాలు





యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి దక్కాలని కోరుతూ సోమవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వద్ద పొర్లు దండాలు పెట్టారు. యాదగిరిగుట్ట మండలం కాంగ్రెస్ నాయకులు ముందుగా పాదయాత్ర తో వైకుంఠ ద్వారం వద్దకు వచ్చి కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. అనంతరం కొండపైకి కాలినదకన మెట్ల మార్గంలో వెళ్లి ఆలయం ముందు పొర్లు దండాలు పెట్టారు. స్వామి వారిని దర్శించుకుని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని కోరుకున్నామని పొర్లు దండాలు చేసిన కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రామాజీపేట సోషల్ మీడియా కన్వీనర్ కోల మణికంఠ గౌడ్ కోటగిరి స్వామి గౌడ్ తాళ్లగూడెం యూత్ అధ్యక్షులు రుద్రబోయిన ఉదయ్ గౌడ్ యాదగిరిగుట్ట మండల్ సోషల్ మీడియా కోఆర్డినేట రామాజీపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కుండే సిద్దులు, కోల మల్లేష్ గౌడ్, నమిలే శ్రీశైలం, చోలేరు గ్రామ శాఖ అధ్యక్షుడు చిన్నం శ్రీనివాస్, బత్తిని సాయికుమార్, సుదగాని దుర్గాప్రసాద్, సుదగాని భాను, పుల్లపాక భిక్షపతి జై బీమ్ జిల్లా అధ్యక్షుడు, మందారపు బిక్షపతి, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ సేవలను

# వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

## అభినవ్ గుప్త

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : కెనరా బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి తేవాలని కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ అభినవ్ గుప్తా వెల్లడించారు. సోమవారం మండల కేంద్రంలో ఈగ లక్ష్మయ్య నూతన గృహంలో కెనరా బ్యాంక్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుకు కావాల్సిన నూతన వనరులను మొత్తం నూతన హౌస్‌లో పొందుపరిచిన లక్ష్మయ్యను అభినందించారు. గడిచిన 20 సంవత్సరములు సేవలందించి 160 కోట్ల పైచిలుకు టర్నోవర్ బ్యాంకు సాధించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నూతన ఏటీఎం, 200 మందికి పైచిలుకు బ్యాంకు వినియోగదారులకు లాకర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. వినియోగదారులు పూర్తిగా ఆన్లైన్ సేవను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ రవి నాయక్, సిబ్బంది అశోక్ నవీన్ వెంకన్న వినియోగదారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

## – పట్నం కపిల్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఇటివల ఎన్నికలలో నిరుద్యోగుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామి ఇచ్చి నేటికి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలేదు అని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని బిజెవైయం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బిజెపి యువ మోర్చా రాష్ట్ర కమీటి పిలుపు మేరకు స్ధానిక రైతు బజారు వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బోమ్మను దగ్ధం చేసారు. అనంతరం పట్నం కపిల్ మాటలాడుతు గ్రూప్ వన్ ప్రిలిమ్స్, 25వేల టీచర్ పోస్టులతో మేగా డిఎస్‌సి నిర్వహించాలని, జాబ్ క్యాలేండర్‌ను వెంటనే విడుద చేయాలని డిమాండ్ చేసారు. కొట్లాడి తెచ్చిన తెలంగాణ ఏమైనది? బంగారు తెలంగాణలో మనం ఏలావున్నాము? బంగారు తెలంగాణలో వచ్చె రోజులలో ఎన్ని ఉద్యోగాలు నింపుతారు? ఉద్యమ సమయంలో నిరుద్యోగులు 20నుండి 30 సంవత్సరాలు ఉండే నేడు వారి పరిష్దితి ఏమిటి అని ప్రశ్నించారు. బిజెవైఎం ఆద్వర్యంలో నిరుద్యోగుల కోసం ధర్నాలు నిర్వహిస్తే వారిని ఆరెస్టు చేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. నిరుద్యోగుల కోసం ఎంత వరకైన పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు నర్ల నర్సింగ్ రావు, సుర్వి శ్రీనివాస్, జిల్లా ప్రదాన కార్యదర్శి బుర్గు మణికంఠ, పట్టణ ప్రదాన కార్యదర్శులు మల్లిఖార్జున్, ప్రవీణ్, శ్రీధర్, రావుల సంతోష్ పాల్గోన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః ఇటీవల రైతు రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్‌లో మంత్రి మండలి సమావేశంలో 2లక్షల రుణమాఫీని ఏకకాలంలో మాఫీ చేయడానికి నిర్ణయం తీసుకున్న సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని రాఘవాపురంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 2లక్షలు ఏకకాలంలో మాఫి చేయడం వలన అనేక మంది రైతులకు లబ్దిచేకురుతుందని, రుణమాఫీతో ప్రతి రైతు కళ్ళలో ఆనందం కనబడుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ అమలు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు ఆగమయ్య గౌడ్, రక్తని కృష్ణ, కొర్ని చంద్రయ్య, యాదగిరి, కిషోర్, శ్రీకాంత్, అశోక్, పాండు, సంతోష్, కిషన్, రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రం-2ను ప్రారంభించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ రూరల్ మేజర్ న్యూస్ః వేములపల్లి మండల కేంద్రంలో నూతనంగా అంగన్వాడీ కేంద్రం-2 ని ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గర్భిణీ మహిళలకు పోషక ఆహార పదార్ధాలు అందిచడమే కాకుండా, పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారిని బడి బాట పట్టే విధంగా తీర్చిదిద్దుతాయి. అంతేకాదు ప్రతి



పిల్లవాడికి మొదట అక్షరాలు నేర్పించే గురువు కూడా అంగన్వాడీ టీచర్స్ కావున వారు బాధ్యతగా మెలుగుతూ పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని విద్యని అందించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై లక్ష్మి నర్సయ్య



పాలకవీడు మేజర న్యూస్ః సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌ను పాలకీడు ఎస్సై లక్ష్మి నర్సయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని లా అండ్ ఆర్డరర్ గురించి అలాగే ఇది ఆంధ్ర సరిహద్దు మండలం ఇక్కడ ఒక పుణ్య క్షేత్రం దర్గా, సిమెంటు ఫ్యాక్టరీలు ఉన్నాయి. భక్తులు అధిక సంఖ్యలో, ఫ్యాక్టరీలకు లారీలు, ఈ ప్రాంతంలో కొంచెం క్రైం ఉంటుంది కావున అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్ సరిపడ సిబ్బదింని నియమించాలని ఎస్పీకి తెలిపారు.

# 21 సంవత్సరాల తరువాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు

భువనగిరి (మోటకొండూరు)మేజర్‌న్యూస్ః2002-2003వ 10వ తరగతికి చెందిన స్నేహితులు కలుసుకుంటే ఉండే ఆనందమే వర్ణాతీతం. ఊహించుకుంటేనే అదోక రంగుల ప్రపంచం. మరల తమ చిన్నారి జీవితాలుకు పోయిన మరో ప్రపంచం లాగున్న ఉంటుంది. చెప్పుకుంటే చెప్పుకునేలా ఉంటుంది. వివరాలలోకి పోయి చూసిస్తే... అది మోటకొండూరు మండలంలోని చందేపల్లి గ్రామములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల. 2002నుండి 2003వ సంవత్సరంలో అక్కడ చదువుకుని, వివిధ హోదాలలో, అంతస్థులలో జీవిస్తు, తిరిగి 21 సంవత్సరాల తరువాత కలుసుకొవడం అంటే, అది మహనందం-పరామానందం అవుతుంది. ముందుగా అందరు రంగు రంగు దుస్తులలో వచ్చి, తమ స్నేహితులు ఎలా ఉన్నారు. ఏమి చేస్తున్నారు. ఏ హోదలో జీవిస్తున్నారు, ఇప్పుడు తమను గుర్తుపడుతారా అని ఎంతో ఆత్రుతతో ఒకరినోకరుపలకరించుకుని, పరిచయ వేదికలో తమ ఆనంద భాష్పాలను పంచుకున్నారు. వారి అనందం వెలకట్టలేనిది. ఆనంతరం తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులను ఆత్మీయంగా, ఘనంగా శాలువాలతో సన్మానించుకున్నారు. వారి కళ్ళలో ఆనంద భాష్పాలు తోనుకుసులాడినాయి. పాఠశాల అంత కలియ తిరిగి ఎలా ఉన్నాదో చూసినారు. సరదా సరదా గడిపినారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు ప్రభాకర్, నవీన్, వీరయ్య, అంజనేయులు, జానయ్య, సుదర్శన్‌రెడ్డి, లాలు, చందు, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

